

చిన్నారులతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): క్రీడల్లో రాణిస్తే క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా, పోచారం మున్సిపాలిటీ, అన్నోజిగూడ శ్రీ విద్యా విహార్ పాఠశాలలో శనివారం రాత్రి జరిగిన క్రీడాదినోత్సవంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల్లో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. క్రీడాకారులు కష్టపడి, పట్టుదలతో క్రీడల్లో రాణిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. క్రీడలతో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. నిత్యక్రీడా సాధన ద్వారా ప్రపంచస్థాయి గుర్తింపు పొందగలమని తెలిపారు. క్రీడాకారులు ఓటములతో కుంగిపోకుండా గెలుపు కోసం నిత్యసాధన చేసి ప్రపంచ విజేతలుగా నిలువాలని చెప్పారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, శారీరకధారుఢ్యం పెంపొందుతుందని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటి ముందుకు సాగితే విజయం సిద్ధిస్తుందన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. చిన్నారులతో కలిసి ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య ప్రచారక్ శ్రీరామ్ భరత్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు సుచిభరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఇన్‌చార్జిల నియామకం

వికారాబాద్ ఇన్‌చార్జిగా ఎ.సుధాకర్‌రావు

వికారాబాద్. నవంబరు 29 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా ఇన్‌చార్జిలను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి అర్బన్ జిల్లా ఇన్‌చార్జిగా ఆలె భాస్కర్, రంగారెడ్డి రూరల్ ఇన్‌చార్జిగా వీరబెల్లి రఘునాథ్‌రావు, వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా ఎ.సుధాకర్‌రావు, మేడ్చల్ - మల్కాజిగిరి అర్బన్ ఇన్‌చార్జిగా సేవెల్ల మహేందర్, మేడ్చల్ - మల్కాజిగిరి రూరల్ ఇన్‌చార్జిగా సామ రంగారెడ్డిలను నియమించారు.

తొలి విడత గ్రామ పంచాయతీ పోరులో ప్రధాన ఘట్టం ముగిసింది. నామినేషన్ల పర్వంలో మొదటి రెండు రోజులు మందకొడిగా నామినేషన్లు వస్తే, ఆఖరు రోజైన శనివారం పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. రాత్రి 10.30 గంటల వరకు కూడా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. జిల్లాలో తొలి విడతలో తాండూరు, బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్, కొడంగల్, దౌల్తాబాద్, బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల పరిధిలోని 262 పంచాయతీల్లో శుక్రవారం వరకు సర్పంచ్ పదవులకు 341 నామినేషన్లు, 2,198 వార్డులకు 436 నామినేషన్లు వచ్చాయి.



యాలాల మండలం జుంటుపల్లిలో నామినేషన్ దాఖలు చేసేందుకు ఎడ్ల బండిపై వెళ్తున్న అభ్యర్థులు

చివరి రోజు

అదే జోరు

రాత్రి వరకు కొనసాగిన తొలివిడత నామినేషన్ల స్వీకరణ

- ముందుగా టోకెన్లు ఇచ్చి అనంతరం నామినేషన్ల స్వీకరణ
- రాత్రి 11 గంటలయినా తేలని అభ్యర్థుల లెక్క
- నేడు నామినేషన్ల పరిశీలన
- 18 పంచాయతీలు ఏకగ్రీవం

వికారాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : పంచాయతీ తొలివిడత ఎన్నికల సందర్భంగా శనివారం నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో క్లస్టర్ కార్యాలయాలు అభ్యర్థులు, మద్దతుదారులతో కిటకిటలాడాయి. మధ్యాహ్నం మూడు గంటల తర్వాత క్లస్టర్ కేంద్రాలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఒక్కసారిగా అభ్యర్థులు తరలివచ్చారు. ఊహించని విధంగా అభ్యర్థులు రావడంతో వారికి మొదట టోకెన్లు జారీ చేసిన తర్వాత వారి నుంచి నామినేషన్లు స్వీకరించారు. మొదటి విడతలో జరగనున్న 262 పంచాయతీల్లో సర్పంచ్ పదవులకు వెయ్యి వరకు నామినేషన్లు దాఖలైనట్లు తెలుస్తోంది. అలాగే 2,198 వార్డు పదవులకు ఆరు వేలకు పైగా నామినేషన్లు వచ్చినట్లు సమాచారం. రాత్రి 11 గంటల వరకు కూడా అధికారులు నామినేషన్ల లెక్క తేల్చలేదు. గురు, శుక్రవారాల్లో సర్పంచ్ పదవులకు 341 నామినేషన్లు రాగా, వార్డు సభ్యుల పదవులకు 436 నామినేషన్లు వచ్చిన విషయం తెలిసిందే.

నేడు అభ్యర్థుల జాబితా

నామినేషన్ల చివరి రోజు సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. నేడు(30వ తేదీ ఆదివారం) నామినేషన్లు పరిశీలించి అర్హులైన అభ్యర్థుల

మిగతా 8వ పేజీలో...

చెత్తడబ్బా.. బ్లాక్ బోర్డు

- సర్పంచ్‌లకు 30, వార్డులకు 20 గుర్తుల కేటాయింపు
- అక్షర క్రమంలో కేటాయించనున్న అధికారులు

7

నేటి నుంచి రెండో విడత

- నోటిఫికేషన్ జారీ చేయనున్న అధికారులు
- క్లస్టర్ పంచాయతీ కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ
- 175 పంచాయతీలు, 1,570 వార్డులకు ఎన్నికలు

జిల్లాలో రెండో విడత పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ఆదివారం ప్రారంభం కానుంది. వికారాబాద్, చేవెళ్ల నియోజక వర్గాల పరిధిలోని 175 పంచాయతీలు, 1,570 వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు రిటర్నింగ్ అధికారులు నేడు నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఆ తర్వాత నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించనున్నారు. 30 నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 3వ తేదీన నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి అర్హులైన అభ్యర్థుల జాబితాలను ప్రకటిస్తారు. అభ్యంతరాలను 4వ తేదీన స్వీకరిస్తారు. 5న వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి

మిగతా 8వ పేజీలో...



ఆర్డీఓ శ్యాంప్రకాశ్‌తో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ చైర్మన్ వెంకటయ్య

బాధితులకు అండగా ఉంటాం

మేడ్చల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): భూ బాధితులకు న్యాయం జరిగే వరకు బాధితులకు అండగా ఉంటామని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భరోసా ఇచ్చారు. ఆయన శనివారం జిల్లాలో పర్యటిస్తూ మూసాపేట్ దాయరగూడ సర్వే నంబర్ 155లో కబ్జా అయిన దళితుల స్థలాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆర్డీవో శ్యాంప్రకాశ్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.కోర్టు కేసులో ఉన్న భూ వివాద స్థలాన్ని హైడ్రా అధికారులు దౌర్జన్యంగా కబ్జా చేసి ఫెన్సింగ్ వేశారని, ఎస్టీ, ఎస్సీ బాధితులు ఆయనకు వివరించారు. హైడ్రా, హెచ్ఎండీఏ అధికారులకు ఈ విషయమై నోటీసులు పంపుతామని ఈ సందర్భంగా ఆయన బాధితులకు హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లలో తప్పులు ఉండొద్దు



నామినేషన్లను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి

బొంరాస్‌పేట్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా అభ్యర్థులు దాఖలు చేయాలని ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి సూచించారు. ఆయన శనివారం బొంరాస్పేట్ మండలంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. అక్కడ కేంద్రాల్లో అధికారులు స్వీకరించిన నామినేషన్లను పరిశీలించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

బషీరాబాద్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి వస్తుందని తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. పరిమళ రైతులకు సూచించారు. నవాంద్గీ శివారులో శనివారం ప్రొఫెసర్ జయశంకర్, వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. అక్కడ రైతులతో కలిసి కంది పంటను పరిశీలించి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈవో వాసీం పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన తప్పనిసరి

డీఎంహెచ్‌వో ఉమాగౌరి

మేడ్చల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)/ఘట్‌కేసర్ రూరల్: యువత ఎయిడ్స్‌పై అవగాహన పెంచుకోవాలని డీఎంహెచ్‌వో ఉమాగౌరీ సూచించారు. డిసెంబరు 1న ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మేడ్చల్‌లో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన డీఎంహెచ్‌వో మాట్లాడుతూ విద్యార్థులు మారుతున్న పరిస్థితులకనుగుణంగా ఎయిడ్స్‌పై గురించి తెలుసుకోవాలన్నారు. అలాగే ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో ఎయిడ్స్ బారిన పడేవారి సంఖ్యను తగ్గించేందుకు వైద్య ఆరోగ్య శాఖ తరపున కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారిణి శ్రీదేవి, వైద్యాధికారులు వసంతరెడ్డి, శోభన, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ రహిత భారతాన్ని..

పోచారం మున్సిపాలిటీ, వెంకటాపూర్ నీలిమా మెడికల్ సైన్స్, అనురాగ్ యూనివర్సిటీ సహకారంతో ఎయిడ్స్ డే సందర్భంగా శనివారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో డీఎంహెచ్‌వో ఉమాగౌరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజం నుంచి ఎయిడ్స్‌ను తరిమికొట్టాలని తెలిపారు. అనంతరం హెచ్ఐవీ రహిత భారతాన్ని నిర్మించాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు సత్యవతి, లావణ్య, ప్రోగ్రాం ఆఫీసర్ గీతా, చంద్రకళ, కౌశిక్, నీలిమా మెడికల్ సైన్స్ డీన్ లక్ష్మీప్రసన్న, డాక్టర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లేశ్, పురుషోత్తం, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్యాధికారి ఉమాగౌరి

సాహస శిబిరంలో స్ఫూర్తిగా సికిందర్



దౌలాధర్ పర్వత శ్రేణులపై సికిందర్

కొడంగల్ రూరల్, నవంబర్ 29 (ఆంధ్రజ్యోతి): 18వ తేదీన హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ జాతీయ స్థాయి సాహస శిక్షణ శిబిరం(అడ్వెంచర్ క్యాంపు) 27వ తేదీన విజయవంతంగా ముగిసినట్లు కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌శ్రీనివాస్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరంలో పాలమూరు విశ్వవిద్యాలయం నుంచి పాల్గొన్న మొత్తం పది మంది వలంటీర్లలో తమ కళాశాలకు చెందిన బీఏ మొదటి సంవత్సరం విద్యార్థి వి.సికిందర్ ఒకరని తెలిపారు. కాగా, సికిందర్ సాహస యాత్ర ఎంతో మంది విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

ప్రిజన్స్ అకాడమీ

హుష్ కాకేనా?

కొత్రేపల్లిలో ఏర్పాటుపై నీలినీడలు

- ఉత్తరాది రాష్ట్రాలకు తరలించే యత్నం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు
- 2012లోనే 100 ఎకరాలు కేటాయింపు
- ఏర్పాటుకు అనుమతించిన కేంద్ర ప్రభుత్వం
- 14 ఏళ్లయినా ముందుకు సాగని పనులు
- సీఎం, స్పీకర్ స్పందించాలని వేడుకోలు



కొత్రేపల్లి శివారులో జాతీయ జైళ్ల అకాడమీ ఏర్పాటు చేసేందుకు కేటాయించిన స్థలం

వికారాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వికారాబాద్ జిల్లా కేంద్రం శివారులో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నేషనల్ ప్రిజన్స్ అకాడమీ ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారింది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే ఈ అకాడమీని ఉత్తరాది రాష్ట్రాలకు తరలించేందుకు శరవేగంగా ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. 14ఏళ్ల కిందట అప్పటి యూపీఏ ప్రభుత్వం కొత్రేపల్లి శివారులో అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రిజన్స్ అకాడమీ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. రూ.365 కోట్ల వ్యయంతో అత్యాధునిక హంగులతో దీన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. హైదరాబాద్-బీజాపూర్ అంతరాష్ట్ర రహదారి సమీపంలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉండడంతో అప్పటి రాష్ట్ర జైళ్ల శాఖ ఉన్నతాధికారులు వికారాబాద్ శివారులో ఈ అకాడమీ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీంతో హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ఈ అకాడమీ ఏర్పాటు చేయాలని అప్పటి జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సీఎన్ గోపీనాథ్‌రెడ్డి మొదట భావించినా అవసరమైన స్థలం అందుబాటులో లేకపోవడంతో ఆయన దృష్టి వికారాబాద్ వైపు పడింది. వికారాబాద్ జిల్లా కేంద్రం శివారులోని కొత్రేపల్లి సమీపంలో

మిగతా 8వ పేజీలో...

కేంద్రంపై ఒత్తిడికి డిమాండ్

జిల్లా నుంచి రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఈ విషయంలో స్పందించి కొత్రేపల్లి శివారులో ప్రతిపాదించిన నేషనల్ ప్రిజన్స్ అకాడమీ ఉత్తరాది రాష్ట్రాలకు తరలి వెళ్లకుండా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని కోరుతున్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీ తరహాలో ఏర్పాటు కావాల్సిన నేషనల్ ప్రిజన్స్ అకాడమీని ఉత్తరాది రాష్ట్రాలకు తరలించే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలని వికారాబాద్ జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నేషనల్ ప్రిజన్స్ అకాడమీకి కేటాయించిన స్థలంలో పోలీస్ ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు చేసేందుకు పోలీసు శాఖ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు విద్యార్థుల ఎంపిక

- ఒకరు కబడ్డీ..
- ఇద్దరు వాలీబాల్ పోటీలకు..



ఫయాజ్

తాండూరు రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): తాండూరు మండల పరిధిలోని జినగుర్తి గ్రామ శివారులోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కాగా మరో ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పీఈటీ యాదగిరి తెలిపారు. రెండు రోజులుగా వికారాబాద్ జిల్లాలోని సెయింట్ జూస్ హై స్కూల్‌లో పీఎంశ్రీ జిల్లా క్రీడా పోటీలు కొనసాగుతున్నాయి. ఈ పోటీల్లో జినగుర్తి తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థి ఫయాజ్ స్టేట్ లెవల్ కబడ్డీ పోటీలకు, తొమ్మిదో తరగతి అరుణ్ గౌడ్, పదో తరగతి విద్యార్థి కిరణ్ రాష్ట్ర అండర్ -17 వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. దీంతో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి వారిని అభినందించారు.



అరుణ్ గౌడ్, కిరణ్‌లను అభినందిస్తున్న పీఈటీ

ఘనంగా దీక్షా దివస్

మేడ్చల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బీఆర్ఎస్ నాయకులు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. గండిమైసమ్మలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పల్లెల్లో ఏకగ్రీవాల పర్వం

- వికారాబాద్ జిల్లాలో 18 మంది
- ప్రభుత్వ పోత్సాహం వస్తుందని నిర్ణయం
- అభ్యర్థుల ఎంపికతో సందడిగా గ్రామాలు


బషీరాబాద్: మంతన్‌గౌడ్‌లో ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యులతో ప్రజలు

బషీరాబాద్/దుద్యాల్/తాండూరు రూరల్/పెద్దేముల్/యాలాల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల వేళ గ్రామాల్లో ఏకగ్రీవాల సందడి నెలకొంది. వికారాబాద్ జిల్లాలో ఒక్క రోజే 18 మంది అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. షీరాబాద్ మండలంలోని మంతన్‌గౌడ్, హంక్యానాయక్‌తండా, బాబునాయక్‌తండా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు సభ్యుల పదవులు ఏకగ్రీవం అయ్యాయి. మంతన్‌గౌడ్ పంచాయతీ ఎస్టీ రిజర్వు కాగా, ఒకే ఒక కుటుంబం ఉండటంతో సర్పంచ్, రెండు వార్డు సభ్యులు ఆ కుటుంబానికి దక్కిన విషయం తెలిసిందే. మిగిలిన మరో ఆరు వార్డులకు కూడా ప్రజలు సమావేశమై ఏకగ్రీవ తీర్మానం చేసుకుని ఒక్కో నామినేషన్ సెట్ వేసి ఏకగ్రీవం చేసుకున్నారు. హంక్యానాయక్‌తండా, బాబునాయక్‌తండా పంచాయతీల్లో పార్టీలకు అతీతంగా స్థానిక నాయకులు ప్రజలు చర్చించుకుని సర్పంచ్, వార్డు సభ్యుల పదవులు ఏకగ్రీవం అయ్యేలా నిర్ణయం తీసుకున్నారు. నామినేషన్ల చివరి రోజు సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు సింగిల్ నామినేషన్ దాఖలు చేసి పదవులను ఏకగ్రీవం చేసుకున్నారు. మంతన్‌గౌడ్ సర్పంచ్‌గా ఎరుకల భీమప్ప, హంక్యానాయక్‌తండా సర్పంచ్‌గా రథోడ్ అనిత, బాబునాయక్‌తండా సర్పంచ్‌గా జె.అనిత, ఆయా పంచాయతీల వార్డు సభ్యుల పదవులు ఏకగ్రీవం అయ్యాయి. కాగా, అధికారంగా ప్రకటించాల్సి ఉంది.

దుద్యాల్ మండలం సంగాయిపల్లిలో..

దుద్యాల్ మండలంలోని సంగాయిపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్, వార్డు సభ్యులను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు రెండు రోజులుగా గ్రామంలో సమావేశాలు నిర్వహించారు. పోటీ చేస్తున్న ఇరు పార్టీల అభ్యర్థులు ఓ నిర్ణయానికి వచ్చారు. కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి వెంకట్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో ఎనిమిది వార్డులు ఉండగా, అన్నీ పార్టీలకు చెందిన వారికి అవకాశం కల్పించారు. ఈ విషయంపై ఆయా పార్టీల నాయకులు, ప్రజలను వివరణ కోరగా గ్రామంలో 84 ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు మంజూరు చేయడంతో ఏకగ్రీవం చేసేందుకు ముందుకొచ్చామని తెలిపారు.

చిట్టిఘనాపూర్‌లో సింగిల్ నామినేషన్

తాండూరు మండల పరిధిలోని చిట్టిఘనాపూర్ గ్రామ పంచాయతీ నామినేషన్ ఒక్కటే రావడంతో ఏకగ్రీవం అయినట్లు తెలిసింది. సర్పంచ్ అభ్యర్థిగా పటేల్ విజయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఆయనకు పోటీగా ఎవరూ నామినేషన్ దాఖలు చేయకపోవంతో సింగల్ నామినేషన్ రావడం వల్ల ఆయన ఒక్కడే ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికైనట్లు సమాచారం. వార్డు సభ్యులుగా 1వ వార్డు మాల పద్మమ్మ, 2వ వార్డు మున్నూర్ పద్మమ్మ, 3వ వార్డు మనాహరం గంగమ్మ, 4వ వార్డు దశరథ్ గౌడ్, 5వ వార్డు ఈడ్గి భాగ్యమ్మ, 6వ వార్డు మల వెంకప్ప, 7వ వార్డు బీరప్ప, 8వ వార్డు ప్రవీణ్ గౌడ్ వీరు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో అన్ని వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది.

పెద్దేముల్‌లో రెండు గ్రామాలు

పెద్దేముల్ మండలంలో రెండు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పెద్దేముల్ మండలంలో మొత్తం 38 పంచాయతీలు ఉండగా అన్నింటిలో రెండుకుమించి నామినేషన్లు అందాయి. కేవలం దుగ్గాపూర్, సిద్దన్నమడుగు తండా పంచాయతీలకు ఒక్కో నామినేషన్ మాత్రమే అందాయి. మండలంలోని దుగ్గాపూర్ పంచాయతీకి సర్పంచ్‌గా జాజికర్తి మంగమ్మతోపాటు ఎనిమిది వార్డులు కూడా ఏకగ్రీవం అయ్యాయి. సిద్దన్నమడుగు తండాలోని మొత్తం ఆరు వార్డులతోపాటు సర్పంచ్‌గా రాథోడ్ విజయ్ ఏకగ్రీవం అయ్యారు.

యాలాలలో నాలుగు పంచాయతీలు

యాలాల మండలంలో నాలుగు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. సంగెంఖుర్దులో సుధాలక్ష్మి, పేర్కంపల్లితండాలో ఈర్యానాయక్, లక్ష్మీనారాయణపూర్‌లో నాగమణి, కిష్టాపూర్‌లో పల్లె స్వప్న ఒకేఒక్క నామినేషన్ దాఖలు చేయడంతో వారు సర్పంచ్‌గా ఏకవగ్రీవమైనట్లు గ్రామస్తులు చెబుతున్నారు.


దుద్యాల్: సంగాయిపల్లిలో ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యులతో గ్రామస్తులు

ఆలయ భూమిలో బోర్డు పాతిన అధికారులు



యాచారం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): యాచారంలోని సర్వే నంబర్ 42లో తిరుమలానందస్వామి ఆలయానికి 10ఎకరాల 26గుంటల భూమి ఉంది. ఈ భూమి ఆక్రమణకు యత్నించారు. గతంలో అధికారులు హద్దురాళ్లు పాతినా వాటిని తొలగించారు. ఇదే అంశంపై వార్తలు రావడంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండరెడ్డి కల్పించుకొని దేవాదాయశాఖ అధికారులతో మాట్లాడారు. దీంతో స్థలానినికి అధికారులు ఫెన్సింగ్ వేశారు. ఫెన్సింగ్ కూడా తొలగించారు. గమనించిన అధికారులు శనివారం రంగారెడ్డి ఎండోమెంట్ అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ భూమి కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరచూ ఈ భూమిని పరిశీలించాలని అధికారులు ఆలయ పూజారికి సూచనలు చేశారు.

డీపీఆర్వో ఉద్యోగ విరమణ కార్యక్రమం


వెంకటేశం దంపతులను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): జిల్లా పౌర సంబంధాల అధికారి వెంకటేశం ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివా రం కలెక్టరేట్‌లో ఘనంగా జరిగింది. ఆత్మీయ అభినందన సభలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డితోపాటు వివిద శాఖల లఅధికారు లు, సిబ్బంది, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు పాల్గొని ఆయన్ను ఘనంగా సన్మానించారు. వెంకటేశం నిబద్ధతతో పనిచేశారని అధికారులు కొనియాడారు.

టీఆర్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా రమేశ్‌గౌడ్




జాము కుశాల్, ప్రధాన కార్యదర్శి

యాచారం, నవంబరు, 29(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి జామకుశాల్ ఎన్నికయ్యారు. జిల్లాలో శనివారం సంఘం సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. దీనికి ఎన్నికల అధికారిగా కె.రాజునాయక్ వ్యవహరించారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా కె.రాజునాయక్, అసోసియేట్ అధ్యక్షుడిగా భిక్షపతి, అదనపు ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాసులు, మహిళా కార్యదర్శిగా టి.సులోచన, కార్యదర్శులుగా రాజు, మధుసూదన్, శైలజ ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైంది


సత్యనారాయణను సత్కరిస్తున్న సహచర టీచర్లు

మంచాల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ వృత్తి గౌరప్రదమైనదని ఎంఈవో రాందాస్ అన్నారు. లింగంపల్లి జెడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ శనివారం రిటైరయ్యారు. ఆయనను సహచర ఉపాధ్యాయులు సత్కరించారు. ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థులను భావి పౌరులుగా తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత గురువులపై ఉంటుందన్నారు. 31సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా సేవలందించిన సత్యనారాయణ సార్ శేషజీవితాన్ని సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, సురేందర్‌రెడ్డి, అధ్యాపకులు ఎస్.రాజిరెడ్డి, జగన్నాథ్‌శర్మ పాల్గొన్నారు.

రింగ్ రోడ్డు పైనుంచి గ్యాస్ ట్యాంకర్ బోల్తా

అక్కడికక్కడే డ్రైవర్ మృతి

అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం


సహాయక చర్యల్లో సిబ్బంది

మేడ్చల్ టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ తరలిస్తున్న ఓ ట్యాంకర్ రింగ్ రోడ్డు పైనుంచి బోల్తా పడింది. ఓఆర్ఆర్ పెట్రోలింగ్ సిబ్బంది, పోలీసులు అప్రమత్తం కావటంతో పెను ప్రమాదం తప్పింది. ఓఆర్ఆర్ పెట్రోలింగ్ సిబ్బంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెర్లపల్లి హెచ్‌పీ గ్యాస్ డిపో నుంచి గ్యాస్ నింపుకొని మహారాష్ట్రాలోని షోలాపూర్ వెళ్తున్న ట్యాంకర్ శనివారం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మునీరాబాద్ శివారులో రింగ్ రోడ్డు పై కారును తప్పించే ప్రయత్నంలో అదుపు తప్పి రింగ్ రోడ్డు పైనుంచి కిందికి బోల్తా పడింది. దీంతో డ్రైవర్ రామరాజు(45) అక్కడిక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న ఓఆర్ఆర్ పెట్రోలింగ్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం ట్యాంకర్ నుంచి గ్యాస్ లీకేజీ అవుతుండటంతో వెంటనే చెర్లపల్లి హెచ్‌పీ గ్యాస్ డిపోనకు సమాచారమిచ్చారు. హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది గ్యాస్ లీకేజీని కట్టడి చేశారు. దీంతో ట్యాంక్ పేలకుండా పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ తమిళనాడు రాష్ట్రానికి చెందిన వాడిగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి


పడి పూజలో సీఎస్ రంగరాజన్, ఆదిత్య పరాశ్రీ స్వామిజీ

మొయినాబాద్ రూరల్, నవంబరు29(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్, ప్రముఖ గురువు ఆదిత్య పరాశ్రీ స్వామిజీ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్ వార్డులో గ్రామానికి చెందిన మహేందర్ యాదవ్ గురుస్వామి 18 సార్లు అయ్యప్ప మాలధరణ చేసిన సందర్భంగా శనివారం మహా పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి పంచహారతులు ఇచ్చారు. అనంతరం 18 మెట్లపై కర్పూరాన్ని వెలిగించారు. నగరంలోని గుడిమల్కాపూర్ ప్రాంతానికి చెందిన కేశవ్ గురుస్వామి ఆధ్వర్యంలో పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజకు అయ్యప్పభక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి గురుస్వామితో పాటు భక్తులు పాల్గొన్నారు.


తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద్, తదితరులు

కేసీఆర్‌ను సీఎం చేసేవరకు విశ్రమించొద్దు

బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి) బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను మరోమారు ముఖ్యమంత్రిని చేసేవరకు ప్రతి నాయకుడు, కార్యకర్త దీక్షగా పని చేయాలని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో జరిగిన దీక్షా దివస్‌కు ఆయన మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రావు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ ఛైర్మన్ నందికంటి శ్రీధర్‌లతో కలిసి హాజరై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

పులిచరకుంటలో అక్రమ లేఅవుట్ కూల్చివేత


లేఅవుట్‌ను ఎక్స్‌కవేటర్‌తో చదను చేయిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఘట్‌కేసర్, నవంబర్ 29(ఆంధ్రజ్యోతి): యథేచ్ఛగా అక్రమ లేఅవుట్ అంటూ శనివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి లేఅవుట్‌ను కూల్చివేశారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని చందుపట్లగూడ పులిచరకుంటలోని ఎఫ్‌టీఎల్ పరిధిలో గతంలో మృతిచెందిన సర్పంచి సంతకాన్ని ఫోర్జరీ చేసి లేఅవుట్ రూపొందించి లేఅవుట్‌ను నిర్మించి ప్లాట్లను సైతం విక్రయించారు. దీంతో లేఅవుట్‌లో హద్దురాళ్లు పాతడం మున్సిపల్ అధికారులు తొలగించడం సాధారణమైంది. రెండు రోజులుగా హద్దురాళ్లు పాతి రోడ్లు ఏర్పాటు చేస్తున్న విషయాన్ని ఆంధ్రజ్యోతి వెలుగులోకి తీసుకురావడంతో స్పందించిన మున్సిపల్ అధికారులు చెరువులో చేసిన లేఅవుట్‌ను కూల్చి వేశారు. ఎక్స్‌కవేటర్‌తో పూర్తిగా హద్దురాళ్లను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాజేష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్లు కాని, నిర్మాణాలు గాని చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

టెట్ నుంచి మినహాయింపునివ్వాలి


సభ్యత్వ నమోదులో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి

నవాబుపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేస్తూ ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, సుదర్శన్ డిమాండ్ చేశారు. శనివారం నవాబుపేట మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. చించల్‌పేట్, అక్నాపూర్, నారేగూడ, గంగ్యాడ, ఎల్లకండ, లింగంపల్లి, పులుమామిడి, నవాబుపేట పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెట్ ఏర్పాటుకు ముందే నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు దేవయ్య, వీరయ్య, అనిల్‌కుమార్, ప్రదీప్‌కుమార్, అంజయ్య, సుధాకర్‌గౌడ్, గోపాల్, మైపాల్, జనార్దన్ ఉన్నారు.



ఊరే రాజకీయానికి పునాది

- ప్రజలకు చేరువగా ఉండేది సర్పంచ్ మాత్రమే..
- ఆకుతోటపల్లి మాజీ సర్పంచ్ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి

ఆమనగల్లు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): రాజకీయ ఉన్నతికి సర్పంచ్ పదవి పునాదిగా నిలుస్తుంది. పల్లె ఉంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన ఎందరో మహా నేతలయ్యారు. ఉన్నత స్థాయి పదవులు అధిరోహించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. అందుకు ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి నిదర్శనంగా నిలిచాడు. 1988లో తొలిసారిగా ఆకుతోటపల్లి సర్పంచ్‌గా పోటీ చేసి 20 ఏళ్లపాటు సర్పంచ్‌గా పని చేశారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి ఆమనగల్లు మండల జెడ్పీటీసీగా ఎన్నికయ్యారు. 2006లో ఆకుతోటపల్లి ఎంపీటీగా గెలుపొంది ఆమనగల్లు మండల పరిషత్ ఉపాధ్యాక్షుడిగా వ్యవహరించారు. 1995, 2019లో శ్రీనివాస్ రెడ్డి సతీమణి శ్రీపాతి రజిత రెండు పర్యాయాలు ఆకుతోటపల్లి సర్పంచ్‌గా విజయం సాధించారు. ప్రజాభిమానంతో ఎదిగిన శ్రీనివాస్ రెడ్డి ఆనాటి రాజకీయాలు ఆదర్శంగా ఉండేవని చెబుతున్నారు. అప్పట్లో సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు కరపత్రాలు, బ్యాలెట్ గుర్తుల నమూనా ముద్రణ, మైకులు, భోజనం ఖర్చులకు రూ.20 వేలు ఖర్చు చేశానని పేర్కొన్నారు. ఓటర్లు మంచి నాయకుడిని ఎన్నుకున్నారే తప్ప పైసా ఆశించలేదని, ఇప్పుడు రాజకీయం పూర్తిగా మారిపోయిందని అభిప్రాయం వ్యక్తం చేశాడు.



సంగ్రామం 2025





మహేశ్వరం మండలం తుమ్మలూరు పంచాయతీ కార్యాలయం

ఊరూరా ఎన్నికల సందడి

పోటీకి సై అంటే సై అంటున్న అభ్యర్థులు
ఒక్కో ఊరిలో ముగ్గురు నుంచి ఐదుగురు పోటీ
ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో క్యాండేట్లు

మహేశ్వరం/కులకచర్ల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికలు రానే వచ్చాయి. మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ శనివారంతో పూర్తి కాగా రెండో విడత నామినేషన్లు ఆదివారం నుంచి ప్రారంభం కానుండగా మూడో విడత నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 3 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే పల్లెల్లో రాజకీయ వేడి రాజుకుంది. సర్పంచ్, వార్డు పదవులకు సై అంటే సై అంటున్నారు.

మహేశ్వరం మండల పరిధిలో..

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలో 30 గ్రామ పంచాయతీలు, 258 వార్డులు ఉన్నాయి. మూడో విడత కింద డిసెంబర్ 3న నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుండగా డిసెంబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి. మండలంలో 30 గ్రామాలకు 6 పంచాయతీలు ఎస్టీలకు, ఆరు ఎస్సీలకు, నాలు బీసీలకు, 14 జనరల్‌కు కేటాయించారు. దీంతో మండలంలోని మేజర్ పంచాయతీలైన మహేశ్వరం, నాగారం, అమీర్‌పేట, తుమ్మలూరు, మన్‌సాన్ పల్లి, కోళ్లపడకల్, దుబ్బచర్ల, చిన్న తూప్రా, పెండ్యాల, కల్వకోల్ గ్రామాల్లో ఒక్కో గ్రామం నుంచి ముగ్గురి నుంచి ఐదుగురు పోటీలో ఉండేందుకు సిద్ధమవుతున్నారు. సర్పంచ్ పదవిపై కన్నేసిన నాయకులు ఓటుకు రూ.2 వేల నుంచి రూ.6 వేలకు పైగానే పంపిణీ చేయడంతోపాటు ఇతరాత్ర వస్తువులు కూడా పంచేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం.

- వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని ప్రతి పల్లెలో ఎన్నికల హడావుడి కనిపిస్తోంది. మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో మూడో విడత డిసెంబరు 17న ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబర్ 3న నామినేషన్లు వేసేందుకు నువ్వా, నేనా అనే రీతిలో అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో పలువురికి రిజర్వేషన్లు కలిసి రావడంతో పంచాయతీ పోరులో సై అంటే సై అంటున్నారు. మొత్తం 33 పంచాయతీలు ఉండగా అధికారులు 280 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ మద్దతుతో పంచాయతీ పోరులో పోటీకి పలువురు కాలు దువ్వుతున్నారు. పార్టీ గుర్తులపై ఎన్నికలు లేకపోవడంతో స్థానికంగా ఉన్న పలుకుబడి, వ్యక్తిగత పరిచయాలతో ఎన్నికల్లో పోటీ చేయాలని పలువురు భావిస్తున్నారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏ గ్రామంలో ఎవరు ఏ పార్టీ మద్దతుతో నామినేషన్ వేస్తారో డిసెంబరు 3 వరకు వేచి చూడాల్సిందే.

సర్పంచ్ నుంచి కార్పొరేషన్ చైర్మన్ వరకు



గురునాథ్‌రెడ్డి, పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

కొడంగల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి రాజకీయ ప్రస్థానం సర్పంచ్‌గా గెలుపొందిన తర్వాతే ప్రారంభమైంది. ఆయన 1969లో కొడంగల్ సర్పంచ్‌గా మొదటిసారి ఎన్నికయ్యారు. తర్వాత 1978, 1983, 1989, 1999, 2004 అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. ప్రస్తుతం గురునాథ్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. గురునాథ్‌రెడ్డికి దాదాపు 60 ఏళ్ల రాజకీయ ప్రస్థానం ఉంది.

చెత్తడబ్బా.. బ్లాక్ బోర్డు

సర్పంచ్ అభ్యర్థులకు 30... వార్డు సభ్యులకు 20 గుర్తుల కేటాయింపు

పంచాయతీ ఎన్నికల్లో గుర్తులు ఖరారు
అక్షర క్రమంలో కేటాయించనున్న రిటర్నింగ్ అధికారులు
అభ్యర్థులు నచ్చకుంటే నోటాకు ఓటేసే అవకాశం



వికారాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థుల విజయావకాశాల్లో గుర్తులు చాలా కీలక పాత్ర పోషిస్తాయి. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులు ప్రజలు ఎక్కువగా గుర్తుంచుకునే గుర్తులు తమకు రావాలని కోరుకుంటారు. రిటర్నింగ్ అధికారులు కేటాయించే గుర్తులపైనే అభ్యర్థుల విజయావకాశాలు ఎక్కువగా ఆధారపడి ఉంటుందంటే అతిశయోక్తి కాదు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదలుకొని అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల వరకు అన్నీ పార్టీల గుర్తులపైనే కొనసాగుతాయి. స్వతంత్ర అభ్యర్థులకు మినహా జాతీయ, రాష్ట్ర, రిజిస్టర్డ్ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులకు ఆ పార్టీల గుర్తులనే కేటాయిస్తారు. అయితే పార్టీలకతీతంగా జరిగే పంచాయతీ ఎన్నికల్లో మాత్రం అభ్యర్థుల భవితవ్యం ఎక్కువగా రిటర్నింగ్ అధికారులు కేటాయించే గుర్తులపైనే ఆధారపడి ఉంటుంది. పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులకు కేటాయించేందుకు మొత్తం 50 గుర్తులను ఎన్నికల సంఘం ఖరారు చేసింది. సర్పంచ్ అభ్యర్థులకు 30 గుర్తులు, వార్డు సభ్యులకు 20 గుర్తులను కేటాయించింది. నామినేషన్ల ఉప సంహరణ అనంతరం ఎన్నికల బరిలో మిగిలే అభ్యర్థులకు గుర్తులను కేటాయించనున్నారు. సర్పంచ్ అభ్యర్థుల బ్యాలెట్ పేపర్ గులాబీ(పింక్) రంగులో, వార్డు సభ్యుల బ్యాలెట్ పేపర్ తెలుపు రంగులో ఉండనున్నాయి.

గుర్తుల కేటాయింపు ఇలా..

నామినేషన్ల ఉప సంహరణ సమయం ముగిసిన తర్వాత రిటర్నింగ్ అధికారి ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను అక్షర క్రమంలో సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఇద్దరు, అంత కంటే ఎక్కువ మందికి ఒకే పేరు ఉండి వేర్వేరు ఇంటి పేర్లు ఉంటే వారి ఇంటి పేర్లను సూచిస్తూ అక్షర క్రమంలో అమర్చనున్నారు. ఇద్దరు, అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు ఒకే పేరు, ఒకే ఇంటి పేరు ఉంటే వారి వృత్తి, నివాసం, అడ్రస్ ప్రతిపాదికన జాబితాలో చేర్చనున్నారు. సర్పంచ్ పదవికి గుర్తించిన గుర్తుల జాబితాలో అక్షర క్రమంలో మొదటి అభ్యర్థికి మొదటి గుర్తును కేటాయిస్తారు. ఆ తర్వాత గుర్తును జాబితాలోని రెండో అభ్యర్థికి, ఆ తర్వాత మిగిలిన గుర్తులను అక్షర క్రమంలో తర్వాత ఉన్న అభ్యర్థులకు ఖరారు చేస్తారు. వార్డు సభ్యులకు గుర్తులను ఇదే విధానంలోనే కేటాయిస్తారు.

సర్పంచ్ అభ్యర్థుల గుర్తులు...

సర్పంచ్ అభ్యర్థులకు ఉంగరం, కత్తెర, బ్యాట్, ఫుట్ బాల్, లేడీస్ పర్సు, టూత్‌పేస్ట్, టీవీ రిమోట్, స్పానర్, చెత్త డబ్బా, బ్లాక్ బోర్డు, బెండకాయ, కొబ్బరి తోట, వజ్రం, బకెట్, డోర్ హ్యాండిల్, ఛాయ్ జల్లెడ, చేతి కర్ర, మంచం, పలక, టేబుల్, బ్యాటరీ లైట్, బ్రష్, బ్యాట్స్‌మెన్, తెర చాపతో పడవ, బిస్కెట్, ఫ్లూట్, చైన్, చెప్పులు, బెలూన్, క్రికెట్ స్టంప్స్ గుర్తులు కేటాయించారు.

వార్డు సభ్యుల గుర్తులు

వార్డు సభ్యుల అభ్యర్థులకు గౌను, గ్యాస్‌పొయ్యి, స్టూల్, గ్యాస్ సిలిండర్, బీరువా, విజిల్, కుండ, డిష్ యాంటీనా, గరాటా, మూకుడు, ఐస్‌క్రీమ్, గాజు గ్లాస్, పోస్ట్ డబ్బా, ఎన్వలప్ కవర్, హాకీ స్టిక్ బాల్, నెక్ టై, కటింగ్ ప్లేయర్, పెట్టె, విద్యుత్ స్తంభం, టీ కేటిల్ గుర్తులను కేటాయించారు. కాగా, పంచాయతీ ఎన్నికల్లో నోటాకు కూడా గుర్తు కేటాయించనున్నారు. బ్యాలెట్ పేపర్‌పై నోటాకు ఓటు వేయాలనుకునే వారు కొట్టివేత మార్క్‌కు వేసే అవకాశం కల్పించారు. బ్యాలెట్ పేపర్‌లో అందరు అభ్యర్థుల తర్వాత నోటా గుర్తు ముద్రిస్తారు.



నామినేషన్ ర్యాలీలో

సినీనటుడి సందడి

కేశంపేట, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో సినీ నటులు సందడి చేస్తున్నారు. కేశంపేట మండలం కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పల్లె ఆనంద్ కుమార్ శనివారం భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ ర్యాలీలో సినీనటుడు ఇంద్రసేన సందడి చేశారు. ఆనంద్ కుమార్‌కు మద్దతుగా ర్యాలీలో పాల్గొని ఆయనకు ఓటు వేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఇంద్రసేనను చూడటానికి గ్రామస్తులు ఆసక్తి చూపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

మాడ్గుల, నవంబర్ 29(ఆంధ్రజ్యోతి): మాడ్గుల మండలంలో 34 గ్రామ పంచాయతీలు ఉండగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు, నాయకులు సహకరించాలని సీఐ వేణుగోపాల్ కోరారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో కలకలం సృష్టించి, వివిధ నేరాలకు పాల్పడిన కొల్కులపల్లి, కలకొండ, గ్రామాలకు చెందిన 60 మందిని మాడ్గుల తహసీల్దార్ వినయ్‌సాగర్ ఎదుట బాండోవర్ చేసినట్లు తెలిపారు.

నిలబడేదెవ్వరు.. తలబడేదెవ్వరు!

అభ్యర్థుల ఎంపికలో తలమునకలైన ప్రధానపార్టీలు



ధారూరు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల వేడి రాజుకుంటోంది. ప్రధాన పార్టీలు అభ్యర్థుల కోసం సమాలోచనలు చేస్తున్నాయి. మండల పరిధిలో 34 గ్రామ పంచాయతీలుండగా రెండో విడతల్లో ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచ్ స్థానాలకు సంబంధించి ఎస్సీలకు 6, ఎస్టీలకు 6, బీసీలకు 6, జనరల్‌కు 16 పంచాయతీలు రిజర్వు చేశారు. వీటితోపాటు వార్డు సభ్యుల స్థానాలను ఖరారు చేశారు. పార్టీ చిహ్నాలు లేకుండా ఏదో ఒక పార్టీ బలంతోనే సర్పంచు, వార్డు సభ్యుల స్థానాలకు అభ్యర్థులు పోటీ పడుతుంటారు. ప్రస్తుతం గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తమ అభ్యర్థులను రంగంలో దించేందుకు సన్నద్ధమవుతున్నాయి. స్థానికంగా పలుకుబడి, ఎన్నికలలో ఖర్చు పెట్టే స్థోమత ఉన్న వారినే ఎన్నికల బరిలో దింపేలా ఆయా పార్టీల నేతలు యోచిస్తున్నారు. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై ఈ మూడు పార్టీలు సమావేశాలు నిర్వహించాయి. అయితే మహిళలకు రిజర్వు అయిన స్థానాలోల ఎన్నికల సందడి తక్కువగా కనిపిస్తోంది.

ఏకగ్రీవంపై ఏం చేద్దాం



సమావేశంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు సిరోలిపంతూ, కమ్లీమోత్యనాయక్, నాయకులు

మైసిగండి తండాలో గ్రామస్తుల సమావేశం
పోటీకి సిద్ధమైన వారితో చర్చలు
పెద్ద సంఖ్యలో పాల్గొన్న తండావాసులు, నాయకులు

కడ్తాల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఏకగ్రీవాల్లో ఆదర్శంగా నిలుస్తున్న కడ్తాల మండలం మైసిగండి పంచాయతీ ప్రజలు ఈ దఫా కూడా సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవం చేసుకోవడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. రిజర్వేషన్లలో భాగంగా జనరల్ మహిళకు కేటాయించిన సర్పంచ్ పదవిపై ఎనిమిది మంది ఆశలు పెంచుకొని పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో ఆశావహులతో శనివారం గ్రామ నాయకులు, పెద్దలు మైసిగండిలో సమావేశమయ్యారు. పోటీకి సిద్ధమైన ఎనిమిది మంది అభిప్రాయాలు తీసుకున్నారు. సర్పంచ్ అభ్యర్థిని ఏకగ్రీవం చేసుకుందామని నాయకులు చర్చలు నిర్వహించారు.

ఐక్యతను చాటుదాం

సమావేశానికి హాజరైన టీపీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు సిరోలిపంతూ, కమ్లీమోత్యనాయక్, మాజీ సర్పంచ్‌లు తులసీరామ్‌నాయక్, శేఖర్‌గౌడ్ మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల్లో పాలకవర్గాన్ని ఏక గ్రీవం చేసుకొని ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. పంతాలకు పోయి నష్టపోవద్దని, ఒక నిర్ణయానికి వచ్చి సర్పంచ్‌ను ఏకగ్రీవం చేసుకుందామన్నారు. దీనిపై మరోసారి సమావేశం నిర్వహించి ఏకాభిప్రాయానికి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసీరామ్‌నాయక్, జవహర్‌లాల్ నాయక్, రాందాస్ నాయక్, సక్రి, పుష్ప, హీరాసింగ్, శేఖర్‌గౌడ్, బిక్కునాయక్, రెడ్యనాయక్, దూద్యనాయక్, రాజారామ్, బీచ్యనాయక్, పంత్యనాయక్, పాండ్యనాయక్, పాండునాయక్, దేవ నాయక్, అనిల్‌నాయక్, కిషన్, రాజా, అమ్మ, శంకర్, అమర్‌సింగ్, భాస్కర్, అరున్, సుందర్, బుజ్జ, శివులా, గోపాల్, రమేశ్, నర్సింహ్మ, బాబా, చిన్న, తదితరులు ఉన్నారు.

ఎస్టీలు లేకున్నా రిజర్వేషన్

షాబాద్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలో ముద్దెంగూడ, నాగర్‌కుంట గ్రామ పంచాయతీల్లో ఎస్టీలు లేకున్నా వార్డులకు ఎస్టీ ఎస్టీ రిజర్వేషన్ కల్పించారు. ముద్దెంగూడలో మూడో వార్డు, నాగర్‌కుంటలో ఎనిమిదవ వార్డు ఎస్టీలకు రిజర్వు అయ్యింది. ఈ రెండు గ్రామాల్లో అసలు ఎస్టీ ఒటర్లే లేరు. దీంతో ఆ వార్డుల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు లేరు. ముద్దెంగూడలో ఎనిమిది వార్డులకు ఏడు, నాగర్‌కుంటలో పది వార్డులకు తొమ్మిది వార్డులకు మాత్రమే ఎన్నిక జరగనుంది. దీనిపై ఆయా గ్రామాలకు చెందిన పలువురు శనివారం ఎంపీడీవో అపర్ణకు ఫిర్యాదు చేశారు.



వార్డుల జాబితాను చూపిస్తున్న నాగర్‌కుంట, ముద్దెంగూడ గ్రామస్తులు

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

డీసీపీ రాజేశ్

శంషాబాద్ రూరల్, నవంబర్ 29 (ఆంధ్రజ్యోతి): ఎన్నికలు సాజావుగా సాగేందుకు ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని డీసీపీ రాజేశ్ కోరారు. శనివారం మండల పరిధిలోని నర్కుడ నామినేషన్ సెంటర్‌ను ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. శంషాబాద్ మండలంలో 14 సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని, ఆయా పంచాయతీల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలో నర్కుడ, పాల్మాకుల వద్ద రెండు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, అక్రమంగా డబ్బులు, మద్యం తరలిస్తే కేసులు నమోదు చేసి, మద్యం, డబ్బులు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్ పాల్మాకుల నామినేషన్ సెంటర్‌ను, సీఐ నరేందర్‌రెడ్డి చెక్‌పోస్టును సందర్శించారు. అలాగే మదన్‌పల్లిలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎన్నికల అధికారులకు పలు సూచనలు చేశారు.




నర్కుడలో నామినేషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీపీ రాజేశ్, ఏసీపీ

అభ్యర్థుల వేటలో..



కులకచర్ల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): గెలుపు గుర్రాల కోసం ప్రధాన పార్టీల నేతలు అన్వేషణ మొదలు పెట్టారు. గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యులుగా బరిలో దించేందుకు కాంగ్రెస్ నాయకులు కసరత్తు ప్రారంభించారు. డీసీసీ ఉపాధ్యక్షుడు భీమ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.ఆంజనేయులు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్ గ్రామాల వారీగా అభ్యర్థులను అన్వేషిస్తున్నారు. ప్రతీ గ్రామంలో ఇద్దరు లేదా ముగ్గురి పేర్లు తీసుకుంటున్నారు. ఆయా గ్రామాల కార్యకర్తల అభిప్రాయం మేరకు అభ్యర్థిని నిర్ణయించనున్నారు. ముజాహిద్‌పూర్ బీసీ జనరల్ కావడంతో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా చంద్రభూపాల్, ఉప సర్పంచ్ భీమయ్యను కార్యకర్తలు నిర్ణయించారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కూడా అభ్యర్థుల ఎంపికలో నిమగ్నమయ్యారు. కులకచర్ల కూడా బీసీ జనరల్ కావడంతో బీజేపీలో తీవ్ర పోటీ నెలకొంది. గ్రామాల్లో ఒక్కసారిగా రాజకీయం వేడెక్కింది. ఇప్పటికే రిజర్వేషన్‌లు ఖరారు కావడంతో గ్రామాల్లో సర్పంచ్ బరిలో ఉండే వ్యక్తులు కుల సంఘాలు, గ్రామ ప్రజలను ప్రసన్నం చేసుకుంటున్నారు. కులకచర్ల మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా 280 వార్డులున్నాయి. సర్పంచ్ నామినేషన్‌కు కేవలం ఐదు రోజులు గడువు ఉండటంతో అందరి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.



యాచారం మండలం మేడిపల్లిలో ముసుగు లేని వైఎస్ విగ్రహం

కోడ్ పాటించరేం!

యాచారం, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా నిబంధనలను అధికారులు అమలుచేయడం లేదు. మండలంలోని నజ్దిక్‌సింగారం, మేడిపల్లి, గున్‌గల్ గ్రామాల్లో ఉన్న మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ విగ్రహాలకు అధికారులు ముసుగు వేయలేదు. ఎన్నికల నిబంధనలు అమలులోకి రాగానే ఆయా గ్రామాల్లో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నేతల విగ్రహాలకు ముసుగులు, పార్టీల జెండాలకు రంగులు వేయడం లేదు. పార్టీల జెండాల దిమ్మెలకు రంగులు వేయడంలేదా గోనె సంచులతో ముసుగువేయాల్సి ఉన్నా ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.

ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఘట్టం దీక్షాదివస్


దీక్షా దివస్ కార్యక్రమంలో భాగంగా ఉద్యమకారులను సన్మానిస్తున్న నాయకులు


పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

వికారాబాద్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఒక అపూర్వ ఘట్టం దీక్షా దివస్ అని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అన్నారు. ఎన్నెపల్లిలోని బీఆర్ఎస్ భవన్‌లో శనివారం జరిగిన దీక్షా దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెతుకు ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డిలు హాజరయ్యారు. కాగా దీక్షాదివస్ సభాప్రాంగణంలో ఏర్పాటుచేసిన కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలతో వందనం చేసి, తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలువేసి నివాళులర్పించారు. అనంతరం నాటి ప్రత్యేక పోరాట జ్ఞాపకాలను దీక్షాదివస్ వేదికగా మరోసారి నెమరేసుకుని ఉద్యమకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ బీసీ కమిషన్ సభ్యుడు శుభప్రద్ పటేల్, మాజీ జడ్పీ వైస్‌చైర్మన్ విజయ్‌మార్, నాయకులు రాంరెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్, సురేష్, మేక చంద్రశేఖర్ రెడ్డి, దత్తు, దేవదాసు, జైపాల్ పాల్గొన్నారు.

పరిగి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆమరణ దీక్షతోనే తెలంగాణ సాధించుకున్నామని పరిగి మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి అన్నారు. దీక్షాదీవస్ సందర్భంగా శనివారం పరిగి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ కోసం పార్టీని స్థాపించారని తెలిపారు. తెలంగాణ సాధనలో భాగంగా చేపట్టిన ఆమరణ దీక్షతోనే కేంద్రం దిగివచ్చిందన్నారు. కేసీఆర్ కృషితోనే నేడు తెలంగాణ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కె.అరవింద్‌రావు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన రోజు నవంబరు 29అని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. దీక్షాదివాస్ సందర్భంగా శనివారం పోచారం మున్సిపాలిటీ జోడిమెట్ల చౌరస్తా వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి ప్రాణత్యాగానికి సైతం సిద్ధపడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దీక్షాదివాస్ సందర్భంగా ఘట్‌కేసర్ పోచారం మున్సిపాలిటీల పరిధిలో పార్టీ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆస్పత్రుల్లో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జగన్‌మోహన్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శేఖర్, అయోధ్య, లింగస్వామి, రమేశ్ పాల్గొన్నారు.

మేడ్చల్ టౌన్: తెలంగాణ ఉద్యమంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను పురస్కరించుకుని శనివారం మేడ్చల్‌లో బీఆర్ఎస్ నాయకులు దీక్షాదివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్, నాయకులు దయానంద్ యాదవ్, ప్రదీప్‌సింగ్, నడికొప్పు నాగరాజు, జగన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, విష్ణుచారి తదితరులు పాల్గొన్నారు.


ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ వద్ద నిర్వహించిన బీఆర్ఎస్ దీక్షాదివస్‌లో మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి


దీక్షా దివస్‌లో బీఆర్ఎస్ నాయకులు

క్రైం కార్నర్

అనుమానాస్పదస్థితిలో యువకుడి ఆత్మహత్య

శామీర్‌పేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పదస్థితిలో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శనివారం ఉదయం శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ సమీపంలోని ఓ హోటల్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వెస్ట్‌బెంగాల్ ప్రాంతానికి చెందిన ఎస్‌కే అంజుం కోటేబర్(23) అనే యువకుడు శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ పరిధిలోని ఓ హోటల్‌లో గత కొంతకాలంగా వేయిటర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆ హోటల్‌కు చెందిన లేబర్ గదిలో ఎవరూలేని సమయంలో యువకుడు కోటేబర్ అనుమానాస్పదస్థితిలో సీలింగ్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న శామీర్‌పేట పోలీసులు శనివారం ఉదయం ఘటనాస్థలానికి చేరుకుని పూర్వాపరాలను పరిశీలించి విచారణ చేపట్టారు. అనంతరం మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి..

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ ఎం.బాలస్వామి తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ బాలాజీనగర్‌కు చెందిన దాణాల సంతోష్(40) పెయింటర్‌గా పనిచేస్తుంటాడు. ఇటీవల అప్పులు ఎక్కువ కావడంతో ఆర్థికఇబ్బందుల కారణంగా మద్యానికి బానిసయ్యాడు. అప్పులబాధ తాళలేక శుక్రవారం రాత్రి యాసిడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన భార్య స్థానికుల సాయంతో చికిత్స నిమిత్తం ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నగరంలోని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్న సంతోష్ శనివారం సాయంత్రం మృతిచెందాడు. మృతుడి భార్య భవాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం


ముత్యాలు

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఓవ్యక్తి అదృశ్యమైన ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం.. పోచారం ఇన్ఫోసిస్ సమీపంలోని డబుల్‌బెడ్ రూంలో నివాసముంటున్న పసుల ముత్యాలు(42) ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంటాడు. ఈనెల 28వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి సాయంత్రం వరకు తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో తెలిసిన వారిని, బంధువులను, స్నేహితులను విచారించినా ఫలితం లేదు. ముత్యాలు కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

దేవేందర్‌రెడ్డి సేవలు మరువలేనివి


ఉద్యోగ విరమణ సన్మాన సభలో పాల్గొన్న ఆ శాఖ ఉద్యోగులు

బషీరాబాద్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖలో సబ్‌స్టేషన్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తించి అందరి మన్ననలు పొందిన దేవేందర్‌రెడ్డి సేవలు మరువలేనివని నవాంద్గీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్ అన్నారు.బషీరాబాద్‌లోని సబ్‌స్టేషన్‌లో శనివారం దేవేందర్‌రెడ్డి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం జరుగగా ఆయన హాజరై మట్లాడారు. ఈ సందర్భంగా ఆ శాఖ ఉన్నతాధికారులు, ఉద్యోగులు పలువురు దేవేందర్‌రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈ బానుప్రకాష్, ఏడీ.శంకర్, తాండూరు, బషీరాబాద్, దౌల్తాబాద్ ఏఈలు రాఘువీరారెడ్డి, అరవింద్, మహిపాల్, తోటి ఇబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి


మాట్లాడుతున్న రవిపాల్‌రెడ్డి

తాండూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సిగ్మా ఐఏఎస్ అకాడమి డైరెక్టర్ బండ రవిపాల్‌రెడ్డి అన్నారు. సేవాభారతి, నిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం తాండూరు పట్టణం తులసీగార్డెన్‌లో పదోతరగతి విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే దినపత్రికలను రోజూ చదవాలని సూచించారు. సింగ్రి అకాడమి డైరెక్టర్ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. విజయం సాధించడానికి ధైర్యం, పట్టుదల, నిరంతర సాధన అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ మాజీ చైర్మన్ కొట్రిక విజయలక్ష్మి, కేపీఎం వెంకట్, గాజుల బస్వరాజ్, అనురాధ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలి

కొడంగల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. కొడంగల్‌లో శనివారం తన నివాసంలో పర్సాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కస్నం రాధతో పాటు కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఒకేపార్టీ నుంచి ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు పోటీలో ఉంటే ఇతర పార్టీల అభ్యర్థులు గెలిచే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు గ్రామాల్లో అభ్యర్థులు సమన్వయం చేసుకోవాలన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయం

శామీర్‌పేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయమని డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్ తెలిపారు. తూంకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్‌పేటకు ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు(డీసీసీ) వజ్రేష్‌యాదవ్ విచ్చేసి జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ నర్సింలుయాదవ్‌లతో కలసి రూ.55లక్షల మున్సిపల్ నిధులతో నూతన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్‌గౌడ్, ముజీబుద్దీన్, తుంకి రమేశ్, మహేందర్‌యాదవ్, భిక్షపతి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

దోమ, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో పరిగి సబ్‌డివిజన్ షీటీమ్ ఇన్‌చార్జి నర్సిములు, ఎంఈవో వెంకట్, ఎస్సై వసంత్ కుమార్ జాదవ్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ, పోక్సో చట్టాలు, డయల్ 100, 181 తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, షీటీమ్ ప్రతినిధులు సావిత్రి, శోభ పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు


పెద్దేముల్: బీఆర్ఎస్‌లో చేరిన నర్సిములుకు పార్టీ కండువాకప్పుతున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

పెద్దేముల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చినహామీ అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ చివరిరోజు శనివారం పెద్దేముల్ మండలం ఆడ్కిచర్ల, తట్టిపల్లి, పెద్దేముల్, ఇందూరు, కందనెల్లి, మంచన్‌పల్లి గ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్‌పార్టీ మద్దతుతో సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీచేస్తున్న అభ్యర్థుల నామినేషన్ దాఖలు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు గెలవబోతున్నారని చెప్పారు.

కాంగ్రెస్‌పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి..

పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు డీవై.చిన్న నర్సిములు శనివారం పైలట్ రోహిత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు మాజీ ఎమ్మెల్యే పైలట్‌రోహిత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తప్పుడు హామీలు ఇచ్చి కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆహామీలు నెరవేర్చనందుకు గ్రామాల్లో ప్రజలు నిలదీస్తున్నారని డీవై.నర్సిములు అన్నారు. వారికి ఏంచెప్పాలో తెలియడం లేదని, అందుకోసం తాను పార్టీమారానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, నరేష్‌రెడ్డి, షిబ్లీ, రంగయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

యాలాల: పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. నామినేషన్ల దాఖలుకు శనివారం చివరి రోజు కావడంతో యాలాల మండలంలో పంచాయతీ ఎన్నికల నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో రోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవనూరు, అగ్గనూరు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా ఎన్నికల్లో పోటీచేస్తున్న అభ్యర్థులతో కలిసి నామినేషన్‌కు దాఖలు చేసేందుకు వెళ్లారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'ప్రిజన్స్ అకాడమీ' హుష్ కాకేనా?

(ఐదో పేజీ తరువాయి)

ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆయన తన శాఖ అధికారులతో వచ్చి పరిశీలించారు. హైదరాబాద్ నుంచి 60కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్రేపల్లి ఈ ప్రాంతం అన్నివిధాలుగా అనుకూలంగా ఉందని గుర్తించి ప్రభుత్వానికి నివేదించారు. నేషనల్ ప్రిజన్స్ అకాడమీ ఏర్పాటు కోసం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కొత్రేపల్లి సర్వేనెంబర్ 101లో వంద ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించింది. అలాగే అప్పట్లో కేంద్రంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం నిధులు కూడా కేటాయించింది. ఆ తర్వాత అకాడమీ పక్కనే జిల్లా జైలు నిర్మించేందుకు మరో 50 ఎకరాలు కేటాయించారు. ప్రస్తుతం అకాడమీ, జిల్లా జైలు స్థలం జైళ్ల శాఖ ఆధీనంలోనే ఉంది. ఇదిలా ఉంటే, నేషనల్ ప్రిజన్స్ అకాడమీని ఇక్కడి నుంచి ఉత్తరాది రాష్ట్రాలకు తరలించే ప్రయత్నాలు చేయడం పట్ల జిల్లా ప్రజలు మండిపడుతున్నారు. ఇది వరకే శివరాంపల్లిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీ ఉన్న నేపథ్యంలో ఆ స్థాయి కలిగిన నేషనల్ ప్రిజన్స్ అకాడమీని ఇక్కడ ఏర్పాటు చేయకుండా ఉత్తరాది రాష్ట్రాలకు తరలించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

స్థలం కేటాయించి ఏళ్లు గడుస్తున్నా..

నేషనల్ ప్రిజన్స్ అకాడమీ ఏర్పాటు చేసేందుకు అవసరమైన 101 ఎకరాలను 2012లోనే రెవెన్యూ అధికారులు జైళ్ల శాఖకు కేటాయించారు. భూ కేటాయింపునకు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చిన రెవెన్యూ అధికారులు జైళ్ల శాఖ అధికారులతో కలిసి సర్వే నిర్వహించేందుకు వెళ్లగా ఆ భూముల్లో హైదరాబాద్‌కు చెందిన ఓ నవాబ్ కబ్జాలో ఉన్నట్లు గుర్తించారు. న్యాయపరమైన వివాదాలు పరిష్కారమైన తర్వాత ఎట్టకేలకు రెవెన్యూ, పోలీసు అధికారులు భారీ ఆపరేషన్ నిర్వహించి నవాబ్ కబ్జాలో ఉన్న వంద ఎకరాలను స్వాధీనం చేసుకున్నారు. 100 ఎకరాల స్థలాన్ని రెవెన్యూ అధికారులు జైళ్ల శాఖ అధికారులకు స్వాధీనం చేసి సంవత్సరాలు గడుస్తున్నా ఎలాంటి కదలిక లేకపోవడం గమనార్హం. వికారాబాద్ జిల్లా కేంద్రం శివారులో ప్రతిపాదించిన నేషనల్ ప్రిజన్స్ అకాడమీని ఇక్కడి నుంచి వేరే రాష్ట్రాలకు తరలించే ప్రయత్నం చేయడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నేటి నుంచి రెండో విడత

(ఐదో పేజీ తరువాయి)

పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉప సంహరణకు 6 తేదీ, మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు విధించారు. అనంతరం అదేరోజు ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల జాబితాతో పాటు వారికి కేటాయించిన గుర్తులను రిటర్నింగ్ అధికారులు ప్రకటిస్తారు. 14వ తేదీ, ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రెండో విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. అదేరోజు ఉప సర్పంచ్ ఎన్నికలు కూడా నిర్వహించనున్నారు.

175 పంచాయతీలకు ఎన్నికలు

వికారాబాద్ మండలంలో 21 పంచాయతీలు, 182 వార్డులు, ధారూరులో 34 పంచాయతీలు, 286 వార్డులు, మోమిన్‌పేట్‌లో 29 పంచాయతీలు, 256వార్డులు, నవాబుపేట్‌లో 32 పంచాయతీలు, 276 వార్డులు, బంట్వారంలో 12 పంచాయతీలు, 106 వార్డులు, మర్పల్లిలో 29 పంచాయతీలు, 264 వార్డులు, కోట్‌పల్లి మండలంలో 18 పంచాయతీలు, 150 వార్డులు ఉన్నాయి. ఇదిలా ఉంటే, రెండో విడత ఎన్నికలు జరిగే పంచాయతీల్లో మొత్తం 2,22,457 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1,10,291 మంది పురుషులు, 1,12,165 మంది మహిళలు, ఒకరు ఇతర ఓటర్లు ఉన్నారు. బంట్వారం మండలంలో 17,589, మర్పల్లిలో 45,581, మోమిన్‌పేట్‌లో 39,576, నవాబుపేట్‌లో 37,786, ధారూరులో 36,261, కోట్‌పల్లిలో 21,427, వికారాబాద్‌లో 24,237 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.

మండలాలు: వికారాబాద్, ధారూరు, మోమిన్‌పేట్, బంట్వారం, మర్పల్లి, కోట్‌పల్లి, నవాబుపేట్

పంచాయతీల సంఖ్య	175
వార్డుల సంఖ్య	1,520
ఓటర్లు	2,22,457

పోటాపోటీగా నామినేషన్ దాఖలు


తాండూరు రూరల్: మల్కాపూర్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్న సంగెం కలాన్ కాంగ్రెస్ అభ్యర్థి


తాండూరు రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో చివరిరోజు నామినేషన్లను భారీగా దాఖలు చేశారు. మల్కాపూర్ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా జనార్ధన్‌రెడ్డి, సంగెం కలాన్ నుంచి భాగ్యలక్ష్మి, కొత్లాపూర్ నుంచి పట్లోళ్ల లలితతో పాటు కరన్‌కోట్ నుంచి మైలారం రాజ్‌కుమార్, చంద్రవంచ నుంచి సుదర్శన్‌రెడ్డి, చిట్టిగణాపూర్ పటేల్ విజయ్‌కుమార్, జినుగుర్తి పి.రఘుకిషోర్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నుంచి నామినేషన్‌ను దాఖలు చేశారు. జినుగుర్తిలో బీజేపీ నుంచి పి.రాములు, బీర్ఎస్ నుంచి కొత్లాపూర్ పంచాయతీకి పట్లోళ్ల చంద్రశేఖర్, బెల్కటూర్ నుంచి నాగలక్ష్మి, కరన్‌కోట్ నుంచి బోయ అశోక్ కుమార్, జినుగుర్తి నుంచి స్వతంత్ర అభ్యర్థిగా ప్రవీణ్‌గౌడ్, బీఆర్ఎస్ నుంచి యువకుడు శరణయ్యస్వామి తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు నామినేషన్ల గడువు ఉన్నందున నామినేషన్ దాఖలు చేసే వారు సాయంత్రం వేళలో నామినేషన్ దాఖలు చేయడానికి రాగా ఎన్నికల సిబ్బంది వారికి టోకెన్లు ఇచ్చి గేటుకు తాళం వేశారు. దీంతో నామినేషన్ల పర్వం రాత్రి 8 అయినా ముగియలేదు.

మెజార్టీ స్థానాలు గెలుస్తాం: ఎమ్మెల్యే

మల్కాపూర్ గ్రామ పంచాయతీలో నామినేషన్ వేసేందుకు కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావడంతో స్థానిక ఎమ్మెల్యే వారి వెంటే ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు నియోకవర్గంలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలువబోతుందన్నారు. ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీలకు రూ.10లక్షల నుంచి రూ.20లక్షలు అభివృద్ధి కోసం కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వైస్ ప్రెసిండెంట్ ఎస్.రవీందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, పటేల్ జనార్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ తాండూరు మండల ఇన్‌చార్జి బుయ్యని అవినాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేఘనాథ్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు రవి షిండె పాల్గొన్నారు.

హంగూ ఆర్భాటాలతో నామినేషన్లు

పెద్దేముల్: గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి పోటీచేసే అభ్యర్థులు కొంతమంది హంగూ ఆర్భాటాలతో నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. పెద్దసంఖ్యలో అభిమానులను వెంటపెట్టుకుని డప్పువాయిద్యాలతో వచ్చారు. టపాసులు పేలుస్తూ ఆర్భాటం చేశారు. అది చూసిన జనం ఇప్పుడే ఇంతచేస్తుంటే ఇక వీరు గెలిచాక ఎలాంటి హంగామా చేస్తారోనని గుసగుసలాడుకున్నారు.


పెద్దేముల్: మారెపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్‌కు వస్తుండగా టపాసులు కాలుస్తున్న మద్దతుదారులు

నామినేషన్ల స్వీకరణకు 11 క్లస్టర్లు

మర్పల్లి: పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 30వ తేదీ నుంచి డిసెంబరు 2వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణకు 11కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల ఎన్నికల అధికారి జయరాం శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

మోమిన్‌పేట్‌లో 8 క్లస్టర్లు

మోమిన్‌పేట్: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం నుంచి సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు స్వీకరించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో సృజన సాహిత్య అన్నారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణకు 8 క్లస్టర్లుగా ఎన్నికల అధికారులు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు

నామినేషన్ కేంద్రాల పరిశీలన

యాలాల: మండల పరిధిలో సర్పంచ్ ఎన్నికల నామినేషన్ కేంద్రాలను ఆర్ఐ శరణ్ శనివారం పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నాగసముందర్, కమాల్‌పూర్, పగిడ్యాల్, రాస్నం నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

11 పంచాయతీల్లో ఎస్టీలే

కులకచర్ల: వికారాబాద్ జిల్లాలోనే అత్యధికంగా వంద శాతం ఎస్టీ ఓటర్లున్న పంచాయతీలు కులకచర్ల మండలంలో 11 ఉన్నాయి. మండల పరిధిలో 33 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 11 పంచాయతీల్లో వంద శాతం గిరిజన ఓటర్లు ఉన్నారు. దీంతో ఆ పంచాయతీలు సర్పంచ్, వార్డు సభ్యులు ఎస్టీ అభ్యర్థులకు రిజర్వేషన్ అయ్యాయి.

చివరి రోజు.. అదే జోరు

(ఐదో పేజీ తరువాయి)

జాబితాలు ప్రకటించనున్నారు. డిసెంబరు ఒకటో తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లకు సంబంధించిన అభ్యంతరాలను స్వీకరిస్తారు. 2వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు వాటిని పరిష్కరిస్తారు. 3వ తేదీ, మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉప సంహరణకు ఉండనుంది. ఈ ప్రక్రియ ముగిసిన తరువాత ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాతో పాటు వారికి కేటాయించిన గుర్తులను ప్రకటించనున్నారు. తొలి విడత ఎన్నికలు ఈనెల 11వ తేదీన జరగనున్న విషయం తెలిసిందే.

18 పంచాయతీలు ఏకగ్రీవం

తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల స్వీకరణ పర్వం ముగిసే వరకు జిల్లాలో మొత్తం 18 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తాండూరు నియోజకవర్గంలో 10 పంచాయతీలు, కొడంగల్ నియోజకవర్గంలో 8 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. యాలాల్ మండలంలో లక్ష్మీనారాయణపూర్, సంగెంకుర్దు, పేర్కంపల్లి తండా, కిష్టాపూర్ పంచాయతీలు ఏకగ్రీవం కాగా, బషీరాబాద్ మండలంలో మంతన్‌గౌడ్, హంక్యానాయక్ తండా, బాబూనాయక్ తండా, పెద్దేముల్ మండలంలో సిద్ధన్నమడుగు తండా, దుగ్గాపూర్, తాండూరు మండలంలో చిట్టి ఘనాపూర్ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. కొడంగల్ నియోజకవర్గంలో ఎనిమిది పంచాయతీలు ఏకగ్రీవ మయ్యాయి. బొంరాస్‌పేట్ మండలంలో సాలిండాపూర్, మదన్‌పల్లి తండా, జానకంపల్లి, నాగిరెడ్డిపల్లి, కట్టుకాల్వ తండా, టేకులగడ్డ తండా పంచాయతీలు ఏకగ్రీవం కాగా, దుద్యాల మండలంలో సంగాయిపల్లి, దౌల్తాబాద్ మండలంలో తిమ్మాయిపల్లి పంచాయతీ ఏకగ్రీవమయ్యాయి. కాగా, ఏకగ్రీవమైన పంచాయతీలను నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత రిటర్నింగ్ అధికారులు అధికారికంగా ప్రకటించనున్నారు. ఇదిలా ఉంటే, 2019లో జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లోనూ 18 పంచాయతీలు ఏకగ్రీవమైన విషయం తెలిసిందే.

సంక్షిప్తంగా..

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

తాండూరు రూరల్: అంతారంలో ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నాలుగు రోజులుగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శనివారం అవాహిత మండల పూజ, దంపతులతో విశేషంగా తమలపాకులతో ఆంజనేయస్వామికి హోమం, హనుమాన్ చాలీసా పారాయణం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

శిశుమందిర్‌లో సప్తశక్తి సంగం

పరిగి: పరిగిలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మహిళలకోసం ప్రత్యేకంగా సప్తశక్తి సంగం కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు, మహిళలు వివిధ అలంకరణలో ప్రదర్శనలు నిర్వహించారు. ఒక ఉమ్మడి కుటుంబం, భర్తలను కోల్పోయిన ఇద్దరు మహిళలను సన్మానించారు. వక్తలు తూర్పు శ్రీలతారెడ్డి, మాస్కి శీరిష, పాఠశాల అధ్యక్షురాలు విజయలక్ష్మి, ప్రధానాచార్యులు మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

బడి బయటి పిల్లల ఇంటింటి సర్వే

కులకచర్ల: బండవెల్కిచర్ల కాంప్లెక్స్‌లో గల ఎత్తుకాల్వ తండాలో శనివారం ఇంటింటికి బడి బయటి పిల్లల సర్వే నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం మౌనిక, సీఆర్‌పీ గంగ్యానాయక్ ఇంటింటి సర్వేతో బడిబయటి పిల్లలను గుర్తించారు. కార్యక్రమంలో నాగేశ్, డాక్యానాయక్ పాల్గొన్నారు.

అవకాశం ఉన్నచోట పోటీచేయాలి

వికారాబాద్: ప్రతీ గ్రామంలో అవకాశం ఉన్నచోట సర్పంచ్, వార్డు మెంబరుగా పోటీ చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానందరెడ్డి అన్నారు. పట్టణంలో మండల అధ్యక్షుడు శివరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో శనివారం మండల సమావేశం నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకుడు

దుద్యాల్: హకీంపేట్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు వెంకటయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొడంగల్‌లో కాంగ్రెస్ నాయకుడు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో శ్రీనివాస్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రోడ్డు మరమ్మతులు

కులకచర్ల: కులకచర్ల నుంచి బండవెల్కిచర్లకు వెళ్లే మార్గంలో రెండు వైపులా గుంతలు ఏర్పడ్డాయి. గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు ఖుద్దుస్ స్పందించి స్వచ్ఛందంగా తన సొంత ఖర్చుతో శనివారం డోజర్‌తో రోడ్డుకు రెండు వైపులా ఉన్న గుంతలను పూడ్చి వేయించారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

కులకచర్ల/చౌడాపూర్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రతీఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని కులకచర్ల ఎస్సై రమేశ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఎవరూ ఎలాంటి అక్రమ కార్యకలపాలకు పాల్పడరాదన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

కులకచర్ల: తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో కులకచర్లలో శనివారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. బ్యాంకు స్కీములు, అకౌంట్ ద్వారా వాట్సాప్ గ్రూపు ద్వారా రిజిస్ట్రేషన్ లింకులు వస్తే ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దని కస్టమర్స్ అందరికీ తెలిపారు. సైబర్ మోసానికి గురైతే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు.